


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 15, జులై 2026 | సంపుటి :1 సంచిక : 192 | పేజీలు : 8 , వెల.2.00



బద్రీనాథ్ ఆలయ విరాళాల

## అక్రమాల కేసులో తొలి అరెస్ట్

2

బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాల కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ ఛైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ), సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను తొలి అరెస్ట్ చేశారు.



2

భోజ్‌శాల వివాదంపై

## రోజువారీ విచారణకు సిద్ధం: సుప్రీం కోర్టు

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఉన్న చారిత్రక భోజ్‌శాల-కమాల్ మౌలా మసీదు సముదాయం వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారం అత్యంత సున్నితమైనదని పేర్కొంది. సమస్యకు వేగవంతమైన పరిష్కారం కోసం అవసరమైతే రోజువారీ విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.



2

రామ్ మందిర్ సీఈఓ

## రేసులో మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్!

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు మొట్టమొదటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ) నియామక ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక పదవి కోసం ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకోవడంతో ఈ రేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.



తెలంగాణ అభివృద్ధి

# విమానాశ్రయాలు అవసరం

- వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట
- రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...
- విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి
- కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించామని తెలిపారు. రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని వెల్లడించారు. దేశ జనాభాలో 2.50 శాతం జనాభా ఉన్న తెలంగాణ.. 5 శాతం జీడీపీ వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం మాట్లాడారు.

వార్త 2లో




తెలంగాణలో

## సర్ గడువును పొడిగించండి..



తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు(మంగళవారం) మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో ూ×= గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు వినతి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు.

వార్త 2లో

2



హెచ్ఎండీఏ చీఫ్

## ఇంజినీర్ నివాసంలో ముగిసిన సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు: ఏసీబీ

## రక్తం ప్యాకెట్లతో రాజకీయం అవసరం లేదు..



బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు.

వార్త 2లో

ఉడాన్ పథకం మరో పదేళ్లు

## పొడిగిస్తున్నాం: రామ్మోహన్

2



ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## ఆ రెండు పార్టీలకు సింగరేణి బంగారు బాతు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్:**

సింగరేణిలో ఎవరికి దొరికినది వారు దోచుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సింగరేణిని బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బంగారు బాతుగా చూస్తున్నారని అన్నారు. సింగరేణి భరోసా యాత్ర బిజెపి రామగుండం చేరుకుంది. ఈ యాత్రలో కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణికి విద్యుత్ బకాయిలు ఇవ్వడం లేదని, మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం



రూ.25,900 కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆ అప్పులు ఎవరు తీరుస్తారో కెసిఆర్ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం గుర్తుకు రాలేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం విమానాశ్రయాలు అవసరం

వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట

రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...

విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి

కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి




వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయిడుతో చర్చించామని తెలిపారు. రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని వెల్లడించారు. దేశ జనాభాలో 2.50 శాతం జనాభా ఉన్న తెలంగాణ.. 5 శాతం జీడీపీ వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం మాట్లాడారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...

తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాలు అవసరమని సీఎం తెలిపారు. ఈ రెండు విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి ఆ రోజు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తి కొనసాగుతోందని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీ వచ్చి కేంద్రమంత్రులను కలుస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బద్రీనాథ్ ఆలయ విరాళాల అక్రమాల కేసులో తొలి అరెస్ట్

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాల కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (దీఖుజ) చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ), సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను తొలి అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణేలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉల్లంఘించినట్లు దీఖుజ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది.

# భోజ్‌శాల వివాదంపై రోజువారీ విచారణకు సిద్ధం: సుప్రీంకోర్టు

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఉన్న చారిత్రక భోజ్‌శాల-కమాల్ మౌలా మసీదు సముదాయం వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారం అత్యంత సున్నితమైనదని పేర్కొంది. సమస్యకు వేగవంతమైన పరిష్కారం కోసం అవసరమైతే రోజువారీ విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. అలాగే హిందూ, ముస్లిం వర్గాలు సంయమనం పాటించాలని, ఈ అంశంపై ఎలాంటి ఉద్రిక్తతలకూ తావివ్వొద్దని సూచించింది. భోజ్‌శాల సముదాయాన్ని సరస్వతి దేవి ఆలయంగా పేర్కొంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ఈ కేసు అత్యంత సున్నితమైనదని, కోర్టు చేసే ప్రతి వ్యాఖ్యను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్థనల వ్యవస్థను కొనసాగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందిఈ కేసును 10 నుంచి 15 రోజుల్లో తగిన ధర్మాసనం ముందు ఉంచుతామని, తుది విచారణ ప్రారం భమైన తర్వాత అవసరమైతే ప్రతిరోజూ విచారణ నిర్వహించి వీలైనంత త్వరగా వివాదానికి పరిష్కారం చూపేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది ధార్‌లోని భోజ్‌శాల సముదాయం చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. హిందూ వర్గాలు దీనిని వాగ్దేవి సరస్వతి ఆలయంగా పేర్కొంటుండగా, ముస్లిం వర్గాలు దీనిని కమాల్ మౌలా మసీదుగా చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ సముదాయం పురావస్తు శాఖ పర్యవేక్షణలో ఉంది. ఈ ప్రాంగణంలో నిర్దిష్ట రోజుల్లో హిందువులు పూజలు చేస్తుండగా, శుక్రవారం నాడు ముస్లింలు నమాజ్ నిర్వహిస్తున్నారు.

# రామ్ మందిర్ సీఈఓ రేసులో మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్!

అయోధ్య/న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు మొట్టమొదటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ) నియామక ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక పదవి కోసం ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకోవడంతో ఈ రేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అమితాబ్ ఠాకూర్ 1992 బ్యాచ్‌కు చెందిన యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి.

### వివాదాస్పద నేపథ్యం.. ఐపీఎస్ నుంచి రాజకీయాల వైపు

నిర్బంధ పదవీ విరమణ: పలు శాఖాపరమైన విచారణలు, క్రమశిక్షణా ఫిర్యాదుల నేపథ్యంలో, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆయన సర్వీసులో కొనసాగడానికి 'అనర్హుడు' అని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్చి 23, 2021న ఆయనకు నిర్బంధ పదవీ విరమణ (జశీఎజుూబశ్రీంశీతీఎ =వ్‌ఱతీవఎవత్) కల్పించింది. సాధారణంగా అయితే ఆయన 2028 వరకు సర్వీసులో ఉండాల్సి ఉంది.రాజకీయ రంగప్రవేశం: పదవీ విరమణ తర్వాత ఆయన 'అధికార్ సేన' అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించినప్పటికీ, చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గారు.

### అమితాబ్ ఠాకూర్ డిమాండ్

'ట్రస్ట్ ఖాతాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (జాూ+) ఎప్పుడూ ఆడిట్ చేయలేదని, ఇది ఒక స్వతంత్ర సంస్థ అని ట్రస్ట్ చెబుతోంది. ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి ట్రస్ట్ తన పత్రాలు, వార్షిక నివేదికలు, ఆర్థిక నివేదికలను బహిరంగంగా ప్రజల ముందు ఉంచాలి' అని



అమితాబ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.కాగా, భక్తుల కానుకల దొంగతనం/దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు రావడంతో రామాలయ ట్రస్ట్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పారదర్శకతను పెంచడానికి, పరిపాలనను బలోపేతం చేయడానికి ట్రస్ట్ ఓ ప్రొఫెషనల్ సీఈఓను నియమించాలని నిర్ణయించింది. ట్రస్ట్ ట్రెజరర్ గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా నిరోధించడానికి, సంస్థాగత జవాబుదారీతనాన్ని పెంచడానికి అనుభవజ్ఞుడైన అధికారి అవసరం ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో సర్ గడువును పొడిగించండి..

ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు(మంగళవారం) మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో ూ×= గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు వినతి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన నడుస్తోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. హైదరాబాద్‌లో 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన ఉందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు(దీూూ) ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా పోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ నివాసంలో ముగిసిన సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు: ఏసీబీ

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు ముగిశాయని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు. ఈ సోదాల్లో అతని వద్ద ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు భారీగా గుర్తించినట్లు తెలిపారు. సోదాల అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర అక్రోపోలిస్‌లో 3దీఎఖ ఫ్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మూడు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు కనుగొన్నామని చెప్పారు. మసీద్ బండలో నాలుగు అంతస్తుల భారీ భవనం, జడ్చర్లలో 7 ప్లాట్లు, కొండాపూర్‌లో రెండు ప్లాట్లు ఉన్నాయని వివరించారు.శంషాబాద్, షాబాద్ పరిధిలో 4 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు తమకు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొన్నారు. సోదాల్లో అర కిలో బంగారం, వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సీజ్ చేశామని అన్నారు. అలాగే బచ్చు రవీందర్ పేరిట ఉన్న 4 బ్యాంక్ లాకర్లను గుర్తించి.. వాటిని ఫ్రీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆస్తులతో పాటు ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.






# రక్తం ప్యాకెట్లతో రాజకీయం అవసరం లేదు..

బీఆర్‌ఎస్‌పై మంత్రి పొన్నం ఫైర్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్‌ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్‌ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్‌ఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆర్‌ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్‌ఏ(చీణూూ) తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఉడాన్ పథకం మరో పదేళ్లు పొడిగిస్తున్నాం: రామ్మోహన్

ఢిల్లీ,

ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భారత్‌ను ప్రపంచ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ మాట్లాడారు.

### బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతాం..

బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతామని రామ్మోహన్ పేర్కొన్నారు. తన హయాంలోనే మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను వేగవంతం చేయాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. బౌండరీ వాల్, రన్‌వే టెండర్లు సిద్ధం చేశామని వెల్లడించారు. 3 నుంచి 4 వారాల్లో టెర్మినల్ భవనం టెండర్లు పిలుస్తామని వివరించారు. కాకతీయ కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా టెర్మినల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

### ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల భూమిని రికార్డు సమయంలో అప్పగించిందని రామ్మోహన్ తెలిపారు. వరంగల్ ప్రాజెక్టులో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ – సివిలియన్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని వెల్లడించారు. ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వేగంగా భూమి ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరిగిందనిపేర్కొన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాలను ఒకలా ఎన్డీఏలో లేని రాష్ట్రాలను ఒకలా చూడటం లేదని తేల్చిచెప్పారు. దేశ అభివృద్ధి కోణంలోనే పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆయా ప్రాజెక్టుల పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమని తెలిపారు. భూసేకరణ రాష్ట్రాల పరిధిలోని అంశమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో భూసేకరణ చేసిందని.. అందుకే అభినందిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా మరో 175 ఎంబీబీఎస్ సీట్లు

పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 100 సీట్లతో అనుమతి

విజయవాడ ప్రభుత్వ సిద్దార్థకు అదనంగా 75 సీట్లు

ఈ విద్యా సంవత్సరంలోనే 4 ప్రభుత్వ కళాశాలల్లో అదనంగా 325 సీట్లు

కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అదనంగా 505 సీట్లు

ప్రైవేట్‌లో వైద్య కళాశాలల్లో 550 సీట్లు

కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అదనంగా 1055 సీట్లు

నీట్ మెరిట్ విద్యార్థులకు భారీ ఊరట

ఆనందం వ్యక్తం చేసిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్

అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య విద్య విస్తరణలో మరో కీలక ముందడుగు పడింది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని రెండు ప్రభుత్వ వైద్య కళాశాల(పిడుగురాళ్ల, విజయవాడ)ల్లో 175 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా లభించిన సీట్ల సంఖ్య 325కు చేరింది. పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 100 సీట్లతో ప్రవేశాలు జరిపేందుకు ఎన్ఎంసి అనుమతినిచ్చింది. అదే విధంగా విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాలకు అదనంగా 75 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసి) లెటర్ ఆఫ్ పర్మిషన్లను సోమవారం జారీ చేసింది. ఇప్పటికే కడప ప్రభుత్వ వైద్య కళాశాలకు 75, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు 25 సీట్ల పెంపునకు ఎన్ఎంసి ఆమోదం తెలిపింది. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 అదనపు ప్రవేశాలు జరుగనున్నాయి. దీంతో ఈ ఒక్క విద్యా సంవత్సరంలోనే రాష్ట్రానికి ప్రభుత్వ వైద్య కళాశాల ల ద్వారా 325 అదనపు ఎంబీబీఎస్ సీట్లు లభించినట్లైంది. 2024-25 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో



505 సీట్లు అదనంగా లభించాయి. ఎంబీబీయస్ సీట్లు భారీగా పెరగడంతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న నీట్ మెరిట్ విద్యార్థులకు ఊరటనిస్తోంది. మంత్రి శ్రీ సత్యకుమార్ నిరంతర కృషి ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఎన్ఎంసి అనుమతులు పెండింగ్‌లో ఉన్న ప్రతి కళాశాల పురోగతిని స్వయంగా సమీక్షిస్తూ, ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ, ఎన్ఎంసి ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం వచ్చేలా మంత్రి సమన్వయం చేశారు. అధికారులు గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసేలా ప్రత్యేక దృష్టి సారించడంతో వరుసగా ఫలితాలు వస్తున్నాయి. అత్యంత కీలకమైన పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో సాంకేతిక అంశాలు అడ్డంకిగా మారిన సమయంలో మంత్రి స్వయంగా వ్యవహారాన్ని పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పరికరాల కల్పనను వేగవంతం చేయడంతో ఎన్ఎంసి 100 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతి మంజూరు చేసింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలోనే అక్కడ తొలి బ్యాచ్ విద్యార్థులు అడుగుపెట్టనున్నారు. కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా భారీ స్థాయిలో 505 ఎంబిబియస్ ప్రవేశాలకు అవకాశం లభించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీని వలన పేద విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు.

# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

## 2 ఏళ్లల్లో ఇరిగేషన్ రంగానికి రూ.24 వేలకోట్లు ఖర్చు

## ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు

## డబ్బులిచ్చి మరీ గొడ్డలి పార్టీ అరాచకాలు సృష్టిస్తోంది

## పవన్ ను అవమానిస్తున్నారు... వాళ్ల కుటుంబ సభ్యులను కించపరుస్తున్నారు

## పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ధవళేశ్వరం బ్యారేజీకి రూ.153 కోట్లతో 117 కొత్త గేట్ల వఏర్పాటు పనులు ప్రారంభించిన ముఖ్యమంత్రి

కొత్తపేట,

గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీంట్లో భాగంగానే సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ కు కొత్త గేట్లను అమరుస్తున్నట్టు చెప్పారు. ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152.95 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్లను అమర్చే పనులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ మేరకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్తగేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు గేట్లను అమర్చే పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ప్రస్తుతం సముద్రంలోకి ఎంత నీరు వెళ్తోందని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ప్రస్తుతం 27 వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళ్తోందని అధికారులు వివరించారు. అలాగే కాల్వలకు ఎన్ని క్యూసెక్కులు విడుదల చేశారని ముఖ్యమంత్రి అడిగారు. 14,700 క్యూసెక్కుల నీరు కాల్వలకు వదిలామని అధికారులు చెప్పారు. కాల్వ చివరి భూములకూ నీరు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని పిచ్చుకలంకలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గోదావరి డెల్టాకు దేశానికే అన్నపూర్ణ అనే ఖ్యాతి రావడానికి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టే కారణమని, అనంతరం ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన కొత్త బ్యారేజీతో మరో పంటకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. 2.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే సామర్థ్యంతో పాటు ఈస్టర్న్, సెంట్రల్, వెస్టర్న్ డెల్టాల్లో కలిపి 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఉపయోగపడుతోందన్నారు. అయితే 50 ఏళ్లకు పైగా గేట్లు, మోటార్లు, విద్యుత్ వ్యవస్థలు పాతబడటంతో వాటి ఆధునీకరణ అత్యవసరమైందని ముఖ్యమంత్రి చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.32 కోట్లతో కొత్త గేట్లను అమర్చిందని, ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో 117 కొత్త గేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. గత పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టులను కనీస నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని... కనీసం గ్రీజ్ పెట్టేందుకు అవసరమైన నిధులను కూడా గత పాలకులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్త



గేట్లను బిగించామని వివరించారు. తాము గత రెండేళ్లలోనే సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు వెచ్చించామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం నిర్వాసితులను ఆనందంగా ఉంచుతాంఒకప్పుడు కోనసీమలో వరికి మద్దతు ధర లేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంటే, ఇప్పుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు విక్రయించిన 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని సీఎం విమర్శించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తిచేయగా, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమై ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని, పునరావాసం, పరిహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. వారిని ఆనందంగా ఉంచుతామని... అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపడుతోందని చెప్పారు. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలకు నీటి సమస్య శాశ్వతంగా తీరుతుందని, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టా, రాయలసీమకు తరలించి అక్కడి వ్యవసాయ రూపురేఖలనే మార్చామని ముఖ్యమంత్రి వివరించారు. మైక్రో ఇరిగేషన్ విస్తరించడంతో ఉద్యాన పంటలు అభివృద్ధి చెందాయని, పరిశ్రమలకు నీటి సరఫరా సాధ్యమై కియా వంటి భారీ పరిశ్రమలు రాయలసీమకు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమిపై గోదావరి జిల్లాల ప్రజల అభిమానం తరగనిదిగోదావరి ప్రజలు అభివృద్ధిని ఆదరించే స్వభావం కలవారని, గతంలోనూ టీడీపీకి అపూర్వ ఆదరణ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి ఇచ్చిన భారీ విజయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, భగవంతుడి ఆశీస్సులతో ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కర ఘాట్ల అభివృద్ధితో పాటు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, కోనసీమకు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. కోవ్వూరులో కోకో సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, మెట్ట ప్రాంతాల్లో పామాయిల్, కోకో సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు అనుసరించాలని సీఎం సూచించారు. అభివృద్ధి-సంక్షేమమే కూటమి లక్ష్యంరాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నెలలోనే తల్లికి వందనం నిధులు జమ చేస్తామని, సామాజిక భద్రత పెన్షన్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ ప్రజల మధ్యకే రావాలనే తపనతో ఉన్నారని, ముంబై వెళ్లి ఆయనను పరామర్శించి పూర్తిగా కోలుకున్న తర్వాతే ప్రజాసేవలో పాల్గొనాలని సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీయిజంపై రాజీపడబోమని సీఎం హెచ్చరించారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. గంజాయిని ప్రోత్సహించే వారిపైనా, మహిళలను కించపరిచే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీలతో, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లను మించి గొడ్డలి పార్టీతోనే సమస్యలు సృష్టిస్తోందని సీఎం మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని... ఆడవాళ్లని అసభ్యంగా మాట్లాడే వారిని గొడ్డలి పార్టీ సమర్థిస్తోందని విమర్శించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ... గొడ్డలి పార్టీ నేతలు ఫైనాన్స్ చేస్తున్నారు.. స్టూడియోలు పెట్టిస్తున్నారని విమర్శించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను గొడ్డలి పార్టీ సపోర్ట్ చేస్తోందని... వారికి డబ్బులిచ్చి ప్రొత్సహిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. వీళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ఉల్లంఘనలు

## ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచుతున్న అమెరికా

## తాజా దాడులపై మండిపడ్డ ఇరాన్

టెహ్రాన్,

పశ్చిమాసియాలో యుద్ధం ఆగినట్టే కనిపించినా.. ఇటీవల మళ్లీ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే హర్మూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేయడం తాజా ఉద్రిక్తతలకు మరింత ఆజ్యంపోసింది. అమెరికా జరిపిన తాజా సైనిక దాడులపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ దాడులను ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని అభివర్ణించిన ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ, వాషింగ్టన్ చర్యలు ప్రాంతీయ స్థిరత్వాన్ని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని దెబ్బతీస్తు న్నాయని ఆరోపించింది. ఇది ముమ్మాటికీ ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచడమేనని ఆరోపించింది. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, అమెరికాకు సహకరించే దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా తమపై దాడులు చేయడానికి ఏ దేశమైనా తన భూభాగాన్ని లేదా సదుపాయాలను ఉపయోగించుకోవడానికి అనుమతిస్తే, ఆ దేశాలను కూడా తాము శత్రువులుగానే పరిగణిస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. 'ఇరాన్‌పై సైనిక దాడులు చేయడానికి ఏ దేశ భూభాగం లేదా సదుపాయాలు ఉపయోగించినా, దానిని దురాక్రమణకు మూలంగా పరిగణిస్తాం. ఇరాన్ సాయుధ దళాల రక్షణాత్మక చర్యల్లో భాగంగా వాటిని చట్టబద్ధమైన లక్ష్యాలుగా చూస్తాం'. అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఇటీవల మస్కట్‌లో జరిగిన చర్చల ఫలితాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇరాన్ పూర్తిగా తోసిపుచ్చింది. వాటిని 'పచ్చి అబద్ధం' గా తేల్చింది. మస్కట్ చర్చలు కేవలం హోర్ముజ్ జలసంధి నిర్వహణ, అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపైనే జరిగాయని, అమెరికా అధ్యక్షుడు చిత్రీకరిస్తున్నట్లుగా కాదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా జరిపిన సైనిక చర్యలపై ఐక్యరాజ్యసమితి సెక్రటేరియట్ స్పందించిన తీరు సరిగ్గా లేదని ఇరాన్ విమర్శించింది. అంతర్జాతీయ చట్టాలను, ఐరాస చార్టర్‌ను ఉల్లంఘించిన అమెరికాను జవాబుదారీగా చేయాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలిని ఇరాన్ కోరింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలు, పౌరులపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం ఇరాన్‌పై సరికొత్త సైనిక దాడులను ప్రారంభించింది. అంతకుముందు శనివారం కూడా అమెరికా దళాలు ల్యాండ్, సీ-బేస్డ్ ÷ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, డ్రోన్లు, నౌకాదళ నౌకల ద్వారా దాదాపు 140 ఇరాన్ సైనిక లక్ష్యాలపై కచ్చితమైన దాడులు చేశాయి.

# ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## పాత పెన్షన్ స్కీమ్ ఎంచుకునే వెసులబాటు

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ ఎంచుకునేందుకు ఉద్యోగులకు ఒకేసారి అవకాశం ఇస్తూ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నెం.53ను విడుదల చేసింది. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లు వచ్చి, ఆ తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారు అర్హులుగా ఉండనున్నారు. ఈ ఉద్యోగులు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, జీవో జారీ అయిన తేదీ నుంచి మూడు నెలల లోపు అర్హులైన ఉద్యోగులు తమ ఆప్షన్‌ను సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ వెల్లడించింది. ఒకసారి ఓపీఎస్ లేదా సీపీఎస్‌కు సంబంధించి ఉద్యోగి ఎంచుకున్న ఆప్షన్‌ను మార్చుకునే అవకాశం ఉండదని ప్రభుత్వం పేర్కొంది. గడువులోపు ఎలాంటి ఆప్షన్ ఇవ్వని ఉద్యోగులు యథావిధిగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) పరిధిలోనే కొనసాగుతారని జీవోలో స్పష్టం చేసింది. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 53ను ఆర్థిక శాఖ అధికారికంగా విడుదల చేసింది.

# భారత్‌లో పెరుగుతున్న విదేశీ విద్యార్థులు

## మనదేశంలో నేపాల్ విద్యార్థులే అత్యధికం

న్యూఢిల్లీ,

ఇండియాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో నేపాల్ దేశానికి చెందిన వారే అత్యధికంగా ఉన్నారని కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో ఎక్కువ మంది విదేశీ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చిన రాష్ట్రంగా కర్ణాటక ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ సర్వే పేర్కొంది. కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం 2023-24 అకాడమిక్ ఇయర్‌లో దేశంలోని వివిధ కళాశాలలు 173 దేశాలకు చెందిన విద్యార్థులకు చోటు కల్పించాయి. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, కళాశాలల్లో 58,134 మంది విద్యార్థులు ఎన్‌రోల్ చేసుకున్నారు. భారతదేశానికి చదువుకోవడానికి వచ్చే విదేశీ విద్యార్థులలో నేపాల్‌కు చెందిన వారు 24.1 శాతం మంది ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ నుంచి 7 శాతం.. అమెరికా నుంచి 5.9 శాతం.. బంగ్లాదేశ్ నుంచి 5.9 శాతం మంది విద్యార్థులు ఉన్నారు. అత్యధిక విదేశీ విద్యార్థులు చదువుకోవడానికి ఎంచుకున్న రాష్ట్రంగా కర్ణాటక మొదటి స్థానంలో నిలిచింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో 7,914 మంది విదేశీ విద్యార్థులు కర్ణాటకలో చదువుకున్నారు. రెండో స్థానంలో పంజాబ్.. మూడో స్థానంలో మహారాష్ట్ర నిలిచాయి. అంతర్జాతీయ విద్యార్థులలో 73.6 శాతం మంది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరారు.

PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# అగ్ర రాజ్యంలో తొలిసారిగా రుద్ర యాగం



( అర్జున్ సమాచారం ప్రతినిధి )జులై 14.

అగ్ర రాజ్యం లో తొలి సారిగా రుద్ర యాగం లోకాః సమస్తాః సుఖినో భవంతు" అనే విశ్వమంగళ సంకల్పంతో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో తొలిసారిగా నిర్వహించబడుతున్న "నవకుండాత్మక శత చండీ సహిత శత రుద్ర యాగం" ఆధ్యాత్మిక చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలవబోతోంది. మిస్సోరీ రాష్ట్రంలోని బాల్విన్ నగరంలో ఉన్న ది హిందూ టెంపుల్ ఆఫ్ సెయింట్ లూయిస్ ఈ మహాయజ్ఞానికి వేదికగా సిద్ధమవుతోంది. అర్ధనారీశ్వర తత్త్వానికి సజీవ రూపం. ఈ మహాయాగం ప్రధాన విశిష్టత శివ–శక్తి సమన్వయం. ఉదయం జరిగే మహాన్యాస పూర్వక శత రుద్ర హోమం పరమశివుని చైతన్య స్వరూపాన్ని ప్రతిబింబిస్తే, సాయంత్రం జరిగే శత చండీ పారాయణం , చండీ హోమం ఆదిపరాశక్తి మహిమను ప్రతిఫలిస్తుంది. ఈ రెండు యాగాలు కలిసి అర్ధనారీశ్వర తత్త్వాన్ని ప్రతినిధ్యం చేస్తూ, చైతన్యం, శక్తి కలయిక ద్వారా వ్యక్తి, సమాజం , విశ్వానికి సమగ్ర శాంతి, శ్రేయస్సు ప్రసాదించే దివ్య యజ్ఞంగా నిలుస్తాయి. ప్రతి సాయంత్రం దేవీ మహాత్మ్యం (దుర్గా సప్తశతి) పారాయణం, చండీ హోమం జరుగుతుంది. మొత్తం ఐదు రోజులలో 100 సార్లు చండీ పారాయణంలి జరగడం అత్యంత అరుదైన ఆధ్యాత్మిక విశేషం. ఇది ప్రాంతీయ స్థాయిలో దుష్టశక్తుల నివారణ, దైవిక రక్షణ, లోకక్షేమం కదుర్గ, సరస్వతి, గాయత్రి, లక్ష్మీ దేవతలకు 10,000 తామర పుష్పాలతో మహా కమలార్చన హోమం సూర్యనారాయణుని అనుగ్రహం లభించి ఆరోగ్యం, ఆయురారోగ్యం, జీవశక్తి పెరుగుతాయని శాస్త్రాలు పేర్కొంటాయి. 10,000 తామర పుష్పాల హోమం దుర్గ, సరస్వతి, గాయత్రి, మహాలక్ష్మి దేవతలకు సమర్పించే అత్యంత అరుదైన మహాహోమం. ఇది జ్ఞానం, ఐశ్వర్యం, రక్షణ, సర్వమంగళాలను ప్రసాదిస్తుందని విశ్వాసం. ముఖ్యంగా శత చండీ పారాయణం నిర్వహించేందుకు అమెరికాలోని పలు రాష్ట్రాలతో పాటు భారతదేశం నుండి 30 మందికి పైగా ఋత్వికులు పాల్గొంటున్నారు. వేదాంతం శర్మ గారి ఆధ్వర్యంలో వేదశాస్త్ర నియమాలను అత్యంత కచ్చితత్వంతో పాటిస్తూ ప్రతి క్రతువు నిర్వహించబడుతోంది. ఈ మహత్తర కార్యానికి యాగ కమిటీ ఛైర్మన్ గంగవరపు రజనీకాంత్ గారి ఆధ్వర్యంలో, వైస్ ఛైర్మన్ సాక్షి విజయ్‌లి గారి నాయకత్వంలో, కార్యదర్శి జంగా కిషోర్ గారి సమన్వయంతో, ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మరియు అనేక మంది సేవాభావం గల భక్తుల సహకారంతో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.



## సంపాదకీయం...

# 'రైతే రాజు' ఒక కల..!

రైతే రాజు.. మాది రైతు ప్రభుత్వం.. రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం.. ఏ రైతునూ నష్టపోనివ్వం.. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రభుత్వం రైతుల మీద ప్రేమ చూపిస్తూ చెప్పే మాటలు ఇవే. కానీ ఈ మాటలు ఎంతవరకు వాస్తవరూపం దాలుస్తున్నాయో తెలుసుకోవాలంటే రైతులను అడిగితే అవగతమవుతుంది. రైతులపై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల హామీలు, మాటలు ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా మెజారిటీ రైతుల స్పందన ఒక్కటే.. నినాదాలు గొప్పగా ఉన్నాయి, కానీ రైతు జీవితంలో మార్పు మాత్రం కనిపించడం లేదనే అసంతృప్తి ప్రతి చోటా కనిపిస్తుంది. వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదు. అది దేశ ఆహార భద్రతకు వెన్నెముక. అయినప్పటికీ, పంటను దుక్కి దున్నడంనుంచి పంటను మార్కెట్‌లో అమ్ముకొని, బ్యాంకులో పడిన నగదును తీసుకునేంతవరకూ అడుగడుగునా రైతు ఎదుర్కొనే కష్టాలకు అంతేలేదు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు, విద్యుత్ సమస్యలు, వర్షాల అనిశ్చితి, ప్రకృతి వైపరీత్యాలు.. ఇవన్నీ దాటుకొని పంట చేతికి వచ్చిన తర్వాత కూడా రైతు గిట్టుబాటు ధరకోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరం. అనేక గ్రామాల్లో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడినప్పుడు వారు చెప్పిన మాటలు ఆవేదన కలిగించేవిగా ఉన్నాయి. నెలలో పదిహేను రోజులు కూలీ పనికి వెళితే పది వేల రూపాయలు సంపాదించుకోవచ్చు. కానీ ఏడాది పొడవునా పది ఎకరాలు సాగు చేసినా లక్ష రూపాయలు కూడా మిగలడం లేదు. ఇంటిల్లిపాది శ్రమించినా చివరికి లెక్కలు చూసుకుంటే వ్యవసాయం ఎందుకు చేస్తున్నామో అర్థం కావడం లేదు అని వాపోతున్న రైతుల ఆవేదనకు అంతేలేదు. ప్రభుత్వాలు ప్రతి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటిస్తున్నప్పటికీ, అది కాగితాలకే పరిమితం అవుతోందని రైతులు చెబుతున్నారు. మార్కెట్‌లో వ్యాపారులు తరుగు పేరుతో ప్రతి క్వింటాల్‌కు ఐదు నుంచి ఎనిమిది కిలోల వరకు అదనంగా తీసుకోవడం, నాణ్యత పేరుతో కోత పెట్టడం క్షేత్రస్థాయిలో సాధారణంగా మారిపోయింది. రైతుచేతికి న్యాయంగా రావాల్సిన ఆదాయం ఇక్కడే తగ్గిపోతోంది. మరో ప్రధాన సమస్య ధరలపై వ్యాపారస్థులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయించడంతో పంటకోత పూర్తయ్యే సమయానికి మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో రైతుకు గుదిబండగా మారిన అప్పులు తీర్చాల్సిన ఒత్తిడి పెరగడం, కూలీలకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం, పంట నిల్వ సౌకర్యాలు లేకపోవడం వల్ల తప్పని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన అప్పటి ధరకే అమ్మక తప్పదు. ఇక్కడ మరో మతలబు కూడా ఉంది. రైతు దగ్గరనుంచి పంట వెళ్లిన కొద్ది రోజుల్లోనే అదే పంట ధరలు గణనీయంగా పెరుగుతాయి. ఇది యాదృచ్ఛికం కాదని, వ్యవస్థ లోపమని రైతులు భావిస్తున్నారు. రైతుల వద్ద పంట కొంటున్న వ్యాపారులు, రైతుల పేరుతో తిరిగి ప్రభుత్వానికి అమ్ముకుంటున్నారు. ఈ విషయంలో మార్కెటింగ్ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కయి రైతులను నిండా ముంచేస్తున్నారు. రైతులు అమ్ముకోవడానికి ప్రయత్నిస్తే అనేక కొర్రీలు వేస్తున్న అధికారులు వ్యాపారుల వద్ద మాత్రం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండానే కొంటున్నారు. నెల రోజుల్లోనే అనేక పంటలకు 7 నుంచి 30 శాతం ధరలు పెరుగుతున్నాయి. అంటే రైతుకు రావాల్సిన లాభం మధ్యవర్తులు, వ్యాపారులు, నిల్వ సౌకర్యాలున్న వారి చేతుల్లోకి వెళ్తోంది. తరతరాలుగా జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టేందుకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం చూపలేదు.

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

## ఆట



# రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్!

టీ20 ప్రపంచకప్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత్‌కు యూకే పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చింది. వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, జట్టులోకి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్‌ను తిరిగి తీసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంది. భారత జట్టు 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్కటి కూడా గెలవకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు కల్పించడం కోసం, ఏకంగా ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌పై వేటు వేశారు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో విఫలమయ్యాడనే కారణంతో భారత్‌కు మూడో ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడిని పక్కన పెట్టడంపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత భారత తుది జట్టును పరిశీలిస్తే అగ్ర వరుసలోని ఏడుగురు బ్యాటర్లలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఇలా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉన్నారు. ఒకే శైలి కలిగిన ఆటగాళ్లు వరుసగా ఉండటం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ మార్చాల్సిన అవసరం లేకుండా పోతోంది. ఇది బౌలర్ల పనిని మరింత సులువు చేస్తోంది. ఈ తరుణంలో కుడిచేతి వాటం కలిగిన సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మిడిల్ ఆర్డర్‌లో సమతుల్యత వస్తుంది. రెండో టీ20కి ముందు తిలక్ వర్మపై వేటు పడుతుందని భావించినప్పటికీ, అతను 11 బంతుల్లో 24 పరుగులు చేసి జట్టుకు మంచి ముగింపునిచ్చాడు. దీంతో ఇప్పుడు అందరి కళ్లు ఇషాన్ కిషన్‌పైనే పడ్డాయి. ఈ పర్యటనలో ఇషాన్ ప్రదర్శన దారుణంగా ఉంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో కేవలం 13 పరుగులు చేసిన ఇషాన్, ఇంగ్లాండ్‌పై ఆడిన రెండు మ్యాచ్‌లలో 49 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా రెండో టీ20లో అతను 40 బంతుల్లో 49 పరుగులు చేసినప్పటికీ, అతని నెమ్మదైన బ్యాటింగ్ (122 స్ట్రైక్ రేట్) వల్ల మిడిల్ ఓవర్లలో భారత్ వెనుకబడి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సి వచ్చింది. పిచ్‌పై బంతి కాస్త స్వింగ్ అయినా, బౌన్స్ అయినా ఇషాన్ కిషన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అతను అంతర్జాతీయ టీ20లలో సాధించిన 1390 పరుగులలో ఏకంగా 1100 పరుగులు భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపైనే వచ్చాయి. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో అతని స్ట్రైక్ రేట్ మరియు సగటు చాలా పేలవంగా ఉంది. ప్రస్తుత యూకే పర్యటనలో మూడో స్థానంలో ఆడుతున్న ఇషాన్ నాలుగు మ్యాచ్‌లలో కలిపి కేవలం 62 పరుగులు మాత్రమే చేసి ఘోరంగా విఫలమయ్యాడు. ఒకవేళ గంభీర్ కఠిన నిర్ణయం తీసుకుని ఇషాన్ కిషన్‌ను పక్కన పెడితే, సంజూ శాంసన్ నేరుగా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. సంజూకు అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాకుండా, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున మూడో స్థానంలో ఆడి భారీగా పరుగులు (3096) సాధించిన అనుభవం ఉంది. సంజూ జట్టులోకి వస్తే వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా కొనసాగుతారు మరియు ఇషాన్ కిషన్ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు.







# రొనాల్డో ప్రపంచ రికార్డ్ నమోదు

పోర్చుగల్ సాకర్ దిగ్గజం 41ఏళ్ల క్రిస్టియానో ??రొనాల్డో నయా హిస్టరీ క్రియేట్ చేశాడు. 2026 ఫిఫా ప్రపంచ కప్ 'రౌండ్ ఆఫ్ 32'లో క్రొయేషియాతో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 2–1 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే రొనాల్డో ఫిఫా టోర్నమెంట్ చరిత్రలో కీలక రికార్డును కూడా నెలకొల్పాడు. టొరంటో వేదికగా శుక్రవారం తెల్లవారుజామున పోర్చుగల్ – క్రొయేషియా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే రొనాల్డో అరుదైన ఘనత సాధించాడు. ఫిఫా చరిత్రలో నాకౌట్ మ్యాచ్ ఆడిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు కొట్టాడు. నేటికి రొనాల్డో వయసు 41ఏళ్ల 147 రోజులు. అంతేకాకుండా ఈ మ్యాచ్?లో అతడు ఓ గోల్ సాధించాడు. సెకండ్ హాఫ్?లో 68వ నిమిషంలో పెనాల్టీ కిక్? ద్వారా ??రొనాల్డో గోల్ కొట్టాడు. దీంతో ఫిఫా హిస్టరీలో నాకౌట్ మ్యాచ్?ల్లో గోల్ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగానూ రొనాల్డో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు పోర్చుగల్ ఆటగాడు పేపే పైన ఉంది. అతడు 39ఏళ్ల 283 రోజుల వయసులో 2022 ప్రపంచకప్‌లో స్విట్జర్లాండ్‌పై గోల్ చేశాడు. దీంతో ఈ మ్యాచ్?కు ముందు పేపే పైనే ఈ రికార్డు కొనసాగుతూ వచ్చింది. తాజాగా దాన్ని రొనాల్డో బ్రేక్ చేశాడు. అయితే ఓవరాల్?గా ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో గోల్ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా మాత్రం రోజర్ మిలా (కామెరూనియన్) కొనసాగుతున్నారు. అతడు 42ఏళ్ల 39 రోజుల వయస్సులో 1994 ఫిఫా ప్రపంచ కప్‌లో రష్యాపై గోల్ కొట్టాడు. ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్‌లో గోల్ సాధించడం రొనాల్డోకు ఇదే తొలిసారి కావడం విశేషం. అతడు అంతకుముందు ఫిఫాలో అనేక గోల్స్ చేసినా, కీలకమైన నాకౌట్ మ్యాచ్?ల్లో మాత్రం గోల్ కొట్టలేదు. తాజా మ్యాచ్?తో రొనాల్డో కెరీర్?లో ఆ లోటు కూడా తీరిపోయింది. ఇక ప్రస్తుత వరల్డ్?కప్?లో రొనాల్డోకు ఇది మూడో గోల్. గ్రూప్ స్టేజ్?లో అతడు ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ చేశాడు. అలాగే ఓవరాల్?గా ఫిఫాలో రొనాల్డోకు ఇది 15వ గోల్. కెరీర్ చివరిదశలో ఉన్న రొనాల్డో ఈ వరల్డ్?కప్ ముగిసేలోపే రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని ప్రచారం మొదలైంది. పైగా దీనిపై తన నిర్ణయాన్ని ఈ వరల్డ్?కప్?లోనే ప్రకటిస్తాడని రొనాల్డో సోదరి ఈ మ్యాచ్?కు ముందు సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత రొనాల్డో ఈ ప్రచారంపై స్పందించాడు. తొందపడి ఎప్పుడూ తాను నిర్ణయాలు తీసుకోనని స్పష్టం చేశాడు.

# 2028 జూన్ 2 నాటికి వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల ప్రారంభం: సీఎం రేవంత్ రెడ్డి




రాష్ట్రాభివృద్ధిలో విమానాశ్రయాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, అందుకే 2028 జూన్ 2 నాటికి వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రారంభించడమే తమ ప్రభుత్వ సంకల్పమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం, విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి పూర్తి సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా నిలపాలనేదే తన లక్ష్యమని, పరిశ్రమలు, పెట్టుబడులు మరియు అంతర్జాతీయ ఎగుమతులు పెరగాలంటే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాల అవసరం ఎంతైనా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ 5 శాతం వాటాను అందిస్తోందని గుర్తు చేసిన ఆయన, వరంగల్ విమానాశ్రయాన్ని కాకతీయుల వారసత్వం మరియు కళావైభవం ఉట్టిపడేలా నిర్మిస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, వరంగల్ విమానాశ్రయ పనులను రాబోయే మూడు వారాల్లోనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చూపిన చొరవతో భూసేకరణ ప్రక్రియ వేగవంత మైందని, వరంగల్ ప్రాంత ప్రజలకు త్వరలోనే అద్భుతమైన విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించి రక్షణ శాఖ భూముల వ్యవహారం తేలిన వెంటనే తుది నిర్ణయం తీసుకుంటామని, త్వరగా భూసేకరణ పూర్తి చేసి ఈ ఎయిర్‌పోర్టును కూడా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రద్దీ విపరీతంగా పెరుగుతోందని, దేశవ్యాప్తంగా మరో వంద విమానాశ్రయాలు నిర్మించాలనే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. తెలంగాణ తరహాలోనే మిగిలిన రాష్ట్రాలు కూడా భూసేకరణ సమస్యలను పరిష్కరించుకుని కేంద్రం ముందుకు రావాలని కోరారు. దిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేవలం పౌరవిమానయాన శాఖకే పరిమితం కాకుండా, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కూడా కలిసి రాష్ట్ర రహదారుల అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర ప్రాంత పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించేలా చూడాలని, అలాగే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ ప్రాంతానికి పర్యావరణ అనుమతులు మరియు తక్షణ ఆమోదాలు తెలపాలని కేంద్రమంత్రికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని పలు పెండింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం దొరుకుతుందని, కేంద్రంతో సఖ్యతగా ఉంటూనే రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన పెద్దలను కూడా కలిసి, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, పరిపాలనా వ్యవహారాలతో పాటు తెలంగాణ కేబినెట్‌లో ఖాళీగా ఉన్న మరో రెండు మంత్రి పదవుల భర్తీపై చర్చించనున్నట్లు సమాచారం.

## ఏసీబీకి దొరికిన మున్సిపల్ ఏఈ



పెద్దపల్లి మున్సిపాలిటీలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు భారీ దాడి నిర్వహించారు. ఒక కాంట్రాక్ట్ బిల్లును ప్రాసెస్ చేయడానికి ఒక బాధితుడి నుండి రూ. 2 లక్షలు లంచం డిమాండ్ చేసి, ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా అసిస్టెంట్ ఇంజనీర్ కల్లేపల్లి సతీష్ కుమార్‌ను కరీంనగర్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని తక్షణమే అదుపులోకి తీసుకున్న అధికారులు, అంతటితో ఆగకుండా అతని నివాసంలో కూడా ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏఈ ఇంట్లో ఎలాంటి లెక్కలు లేని ఏకంగా రూ. 32.31 లక్షల అక్రమ నగదు లభించడంతో అధికారులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు అవినీతి సొమ్ముపై తదుపరి విచారణను వేగవంతం చేశారు.

## హైదరాబాద్ లులు మాల్‌లో గన్ కలకలం

హైదరాబాద్ నగరంలోని కేపీహెచ్బీ పరిధిలో ఉన్న లూలూ మాల్లో గన్ కనిపించడం కలకలం రేపింది. పార్కింగ్ విషయం లో రెండు కుటుంబాల మధ్య జరిగిన వాగ్వా దం తీవ్రరూపం దాల్చడంతో ఓ వ్యక్తి తుపాకీ తీసి బెదిరించిన ఘటన అక్కడి సందర్శకులను భయాందోళనకు గురిచేసింది. వీ కెండ్ రద్దీ సమయంలో మాల్ అండర్గ్రౌండ్ పా ర్కింగ్లో కారు పార్క్ చేసే విషయంలో రెండు కు టుంబాల మధ్య వాగ్వాదం జరి గింది. ఈ క్రమంలో ఓ వ్యక్తి తన వద్ద ఉన్న గన్ను బయటకు తీసి ఎదుటి కుటుంబ స భ్యులను బెదిరించినట్లు




సమాచారం. దీంతో అక్కడ ఉన్న వారు భయంతో పరుగులు తీ శారు. సమాచారం అందుకున్న మాల్ భద్రతా సి బ్బంది వెంటనే కేపీహెచ్బీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు లు ఇరువర్గాలను అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నారు. ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తు తం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో బ్రిక్స్ అవినీతి నిరోధక సదస్సు: ఏర్పాట్లను సమీక్షించిన: సి ఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్ నగరంలో ఆగస్టు 4, 5 తేదీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న రెండవ బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశాల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సును అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య పకడ్బందీ సమన్వయం ఉండాలనే లక్ష్యంతో ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు బ్రిక్స్ కూటమిలోని 11 సభ్య దేశాల నుండి దాదాపు 40 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. వీరితో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన మరో 40 మంది సీనియర్ అధికారులు కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ సుశీల్ కుమార్ పటేల్ ఈ ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సదస్సు సజావుగా సాగడానికి వీలుగా భద్రత, పారిశుధ్యం, అత్యవసర వైద్య సేవలు, రవాణా, ప్రోటోకాల్, వసతి మరియు అంతర్జాతీయ ప్రతినిధుల లాజిస్టిక్స్ అవసరాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన సహకారాన్ని ఆయన కోరారు. ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ సంజయ్ జాజు, అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి ముందస్తుగానే సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోపాలు లేని కట్టుదిట్టమైన భద్రత, సమర్థవంతమైన రవాణా, ట్రాఫిక్



నిర్వహణ, ఉన్నత ప్రమాణాలతో కూడిన పారిశుధ్యం, నిరంతర పౌర సేవలను అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సదస్సులు, గ్లోబల్ సమిట్లను విజయవంతంగా నిర్వహించడంలో హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, ఈ బ్రిక్స్ సమావేశం ద్వారా ఆ కీర్తిని మరింత నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ శ్రమించాలని సి.ఎస్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని, ప్రతినిధుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాయతీ రాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తు, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ప్రోటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోవిడ్ టీకాలతో హార్ట్ అటాక్‌లు పెరగలేదు : ఐసీఎంఆర్ స్టడీ

కోవిడ్ వ్యాక్సిన్ వల్ల రక్తం గడ్డకట్టే కేసులు కానీ, గుండెపోటు కేసులు కానీ పెరగలేదని ఐసీఎంఆర్ తన స్టడీ రిపోర్టును రిలీజ్ చేసింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడమాలజీ దేశవ్యాప్తంగా ఓ అధ్యయనం చేపట్టింది. సుమారు 25 ఆస్పత్రుల్లో ఆ స్టడీ నిర్వహించారు. అయితే కోవిడ్19 టీకాకు, రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే సంఘటనలతో ఎటువంటి సంబంధంలేదని ఐసీఎంఆర్ తన అధ్యయనంలో తేల్చింది. 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న వారిలో కోవిడ్ టీకాలతో గుండెపోటు కానీ రక్తం గడ్డకట్టే కేసులు నమోదు కాలేదని ఐసీఎంఆర్ తన రిపోర్టులో చెప్పింది. 2021-23 మధ్య కాలంలో భారత్‌లో చోటుచేసుకున్న త్రాంబాటిక్ సంఘటనలు, ఆస్పత్రుల్లో కేస్ స్టడీ అన్న టైటిల్‌తో సర్వే చేపట్టారు. త్రాంబాసిస్ అంటే రక్తం గడ్డకట్టే ప్రక్రియ. ఈ పరిస్థితి చాలా వరకు కేసుల్లో మెడికల్ లేదా లైఫ్ స్టైయిల్ రిస్క్ ఫ్యాక్టర్ల వల్ల వస్తున్నట్లు గుర్తించారు. కోవిడ్ కన్నా ముందు నుంచి సిగరేట్ అలవాటు ఉండడం కానీ, గతంలో ఏవైనా వ్యాధులు ఉండడం వల్ల కానీ, కుటుంబీకుల్లో రక్త సమస్యలు ఉన్నవారిలో టీకా రిస్క్ ఉన్నట్లు




గుర్తించారని స్టడీలో తెలిపారు. మే 2023 నాటికి సుమారు 97 శాతం అర్హులైన వారికి ఇండియాలో ఓ డోసు కోవిడ్ 19 వ్యాక్సిన్ ఇచ్చారు. ఇక అప్పటికే 90 శాతం మందికి రెండు దశల డోసు తీసుకున్నారు. ముందస్తు జాగ్రత్తగా హెల్త్‌కేర్ సిబ్బందికి మూడవ డోసు ఇచ్చారు. 60 ఏళ్ల దాటిన వారికి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కూడా మూడో డోసు ఇచ్చారు. వ్యాక్సినేషన్ వల్ల బెనిఫిట్స్ జరిగినట్లు స్టడీలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి భారత్‌తో పాటు విదేశాల్లోనూ విస్తృత ఆధారాలు ఉన్నట్లు స్టడీలో తెలిపారు. కోవిడ్19 టీకాల వల్ల వ్యాధుల తీవ్రత తగ్గిందని, ఆస్పత్రిలో చేరేవారి సంఖ్య కూడా తగ్గిందని, దీర్ఘకాలిక సమస్యలు కూడా తగ్గినట్లు స్టడీలో చెప్పారు. పరిశోధకులు తమ స్టడీలో భాగంగా 432 మయోకార్డియల్(హార్ట్ అటాక్) కేసులను, 767 త్రాంబాటిక్(క్లాటింగ్) కేసులను పరిశీలించారు. ఒకటి లేదా రెండు డోసులు కోవిడ్ టీకా తీసుకున్నవారికి, హార్ట్ అటాక్ కేసులకు లింకు లేదని స్టడీలో తేల్చారు. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే కేసుల్లోనూ కోవిడ్ టీకాతో ఎటువంటి లింకులు లేవని తేల్చారు. అయితే కుటుంబీకుల్లో హృద్రోగ సమస్యలు ఉండడం కానీ, ఏవైనా వ్యాధులు ఉండడం కానీ, స్మోకింగ్ లాంటి సమస్యలు ఉన్నవారిలో క్లాటింగ్‌తో సంబంధం ఉన్నట్లు స్టడీలో తేలిందన్నారు. ఐసీఎంఆర్-ఎన్ఐఈ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ మురేకర్ ఆధ్వర్యంలో అధ్యయనం జరిగింది. కోవిడ్19 టీకాల వల్ల యువతలో హార్ట్ అటాక్ సమస్యలు కానీ, రక్తం గడ్డకట్టడం లాంటి ఘటనలు పెరగలేదని స్టడీ ద్వారా నిర్ధారించారు.

## ప్రభుత్వ బడుల టీచర్లకు టెట్ సెగ.. ఏకంగా 14,814 మంది ఫెయిల్!

తెలంగాణలో ఇటీవల విడుదలైన టెట్ జూన్ 2026 ఫలితాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయుల్లో అత్యధికులు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేసిన ఈ ఫలితాల వివరాల ప్రకారం, పరీక్ష రాసిన ప్రభుత్వ టీచర్లలో కేవలం 37.29 శాతం మంది మాత్రమే గట్టెక్కారు. గత ఏడాది 50 శాతంగా ఉన్న వీరి ఉత్తీర్ణత, ఈసారి మరింత క్షీణించి ఆందోళనకర స్థాయికి పడిపోయింది. మొత్తంగా జూన్ 16 నుంచి 22 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 1,15,028 మంది హాజరుకాగా, అందులో 23,623 మంది ఇన్‌సర్వీస్ (ప్రభుత్వ) ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే వీరిలో కేవలం 8,809 మంది మాత్రమే పాస్ కాగా, ఏకంగా 14,814 మంది ఉపాధ్యాయులు ఫెయిల్ అయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 2028 ఆగస్టు లోపు ప్రభుత్వ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంది. ఒకవేళ ఆ గడువులోగా పాస్ కాకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండటంతో ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఫెయిల్ అయిన ఉపాధ్యాయులకు ఊరట కలిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా స్పెషల్ టెట్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను జులై 21న విడుదల చేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఈ ప్రత్యేక టెట్ పరీక్షలను నిర్వహించబోతున్నారు. ఉద్యోగాలను కాపాడుకోవడానికి ఉపాధ్యాయులకు ఇదొక సువర్ణావకాశం అని చెప్పవచ్చు.




## ఒవైసీ కాలేజీ ఆక్రమణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు: బండి సంజయ్

చెరువు పరిధిలోనే ఉన్నప్పటికీ ఒవైసీ కాలేజీ ఆక్రమణల కిందకు రాదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా మాట్లాడుతోందని, ప్రజలను నమ్మించే కుట్ర చేస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి చూపిస్తున్న ఉత్సాహం, అందరికీ స్పష్టంగా కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణల కూల్చివేతలపై ఎందుకు చూపించడం లేదని ఆయన నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా, లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్లే వెనకడుగు వేస్తోందా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించిన తర్వాత కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాల కోసం, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఇప్పటికైనా తన ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జాప్యానికి తావివ్వొద్దు-

## సంక్షేమ పథకాల అమలులో నాణ్యత,పారదర్శకతకు ప్రాధాన్యం : జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య





**అర్జున్ సమాచారం జులై 14 మంచిర్యాల ప్రతినిధి:**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు చెందని మహిళలకు ఉచిత చీరలు అందినట్లయితే వారిని గుర్తించి వెంటనే సంబంధిత సంఘాల్లో సభ్యులుగా చేర్చాలని సూచించారు. స్త్రీనిధి రుణ అనుసంధాన కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని, రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిరర్థక ఆస్తులు సున్నా స్థాయికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పొదుపు, రుణాల లావాదేవీలన్నీ నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రోత్సాహక పథకం కింద ప్రతి క్షేత్ర సమన్వయకర్త కనీసం ఇద్దరు అర్హులను గుర్తించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సహాయ ప్రాజెక్టు నిర్వాహకులు, క్షేత్ర సమన్వయకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమారంలో జోరుగా ఓటు ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమం:

## సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి పున్నంచందు పిలుపుతో కదిలిన జనం

## మరో రెండు రోజులు అందుబాటులో ఉండనున్న సిబ్బంది

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 14:**

భీమారం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి పున్నంచందు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటు ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. నిన్నటి వరకు గ్రామంలో కేవలం 15 శాతం మాత్రమే నమోదు కావడంతో, సర్పంచ్ స్పందించి గ్రామస్థులందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి, సర్ ఫారాలు నింపి తమ ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ పిలుపుతో భీమారం ప్రజలు పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలివచ్చారు. దీంతో ఈరోజు నాటికి ఓటు నమోదు ప్రక్రియ దాదాపు 50 శాతానికి చేరుకుంది.ఎస్ఐఆర్ కార్యక్రమం రేపు, ఎల్లుండి (మరో రెండు రోజులు) కూడా ఇదే విధంగా కొనసాగుతుందని భీమారం సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి తెలిపారు. గ్రామపంచాయతీలో బీఎల్ఓలు , పంచాయతీ సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారని, కాబట్టి ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ , గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, మరియు వార్డు సభ్యులు పాల్గొని ప్రజలకు సేవలందించారు. కార్యక్రమాన్ని



విజయవంతం చేయడానికి సహకరించిన రెవెన్యూ, పంచాయతీ సిబ్బందికి, అలాగే పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామ ప్రజలకు సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి పున్నంచందు ధన్యవాదాలు తెలియజేశారు.

# బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సదస్సు 2026: హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం



హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సదస్సు--2026 మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా, తెలంగాణ కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి కలిసి అధికారికంగా ప్రారంభించారు. జూలై 14 నుండి 16 వరకు జరిగే ఈ సదస్సులో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, బెలారస్, మలేషియా, నైజీరియా వంటి 14 దేశాల నుండి సుమారు 110 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆటోమేషన్ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రపంచ కార్మిక రంగంలో వస్తున్న మార్పులు, సామాజిక భద్రత, నిరంతర నైపుణ్యాభివృద్ధి వంటి ముఖ్యమైన అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చిస్తున్నారు.ఈ ప్రారంభోత్సవ సభలో మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కార్మికులకు ఉద్యోగ భద్రత మరియు వారి కుటుంబ సంక్షేమంపై నమ్మకం ఉన్నప్పుడే వారు పారిశ్రామిక వృద్ధికి తమ వంతు ఉత్తమ సహకారాన్ని అందించగలరని, తద్వారా ఉత్పాదకత పెరుగుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్తు సవాళ్లను తట్టుకునేలా స్థితిస్థాపక శక్తి కలిగిన శ్రామిక శక్తిని నిర్మించడానికి అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని, కార్మిక హక్కులను రక్షించడంతో పాటు సామాజిక భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ దేశాలలో విజయవంతంగా అమలువుతున్న కార్మిక విధానాలను అధ్యయనం చేయడం, ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అవలంబించేలా సిఫార్సులను రూపొందించడం ఈ ఫోరమ్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవల గురించి మంత్రి వివరిస్తూ, భవిష్యత్తు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు రాష్ట్రవ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీటి ద్వారా అత్యాధునిక సాంకేతిక నైపుణ్య శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే, ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ద్వారా జర్మనీ, జపాన్, యూరప్ మరియు మధ్యప్రాచ్య దేశాలలో స్థానిక యువతకు ఉన్నతమైన అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని వివరించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆతిథ్యమిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తు విధానాలు మరియు ఉమ్మడి సహకారం కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లను కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు.

# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయం: ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించడమే ధ్యేయంగా పెద్ద ఎత్తున విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన జిల్లా వ్యాప్తంగా రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేశారు. వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్దకు చాపర్‌లో చేరుకున్న ఉపముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు ఇచ్చి శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రోడ్డు మార్గంలో జులేకల్ గ్రామానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి



కృష్ణారావు, మత్స్య, పశుసంవర్థక శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ప్రారంభించారు. దీనితో పాటు ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల భారీ నిధులతో నిర్మించ తలపెట్టిన 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా వారు ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు.ఈ అధికారిక కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలతో పాటు గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులైన ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, జిల్లా అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నగర పేదల సొంతింటి కల సాకారం:పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## ఈ నెల 20న క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల తరహాలోనే పట్టణ పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించబోతున్నామని, ఇందుకు సంబంధించిన పరిపాలన అనుమతులు ఇప్పటికే



పూర్తయ్యాయని వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన ఈ ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి పథకం విధివిధానాలు, దరఖాస్తుల స్వీకరణ, అర్హతలు, టెండర్ల ప్రక్రియ తదితర పూర్తి మార్గదర్శకాలను ఆ రోజు వెల్లడిస్తామని మంత్రి వివరించారు.ఈ 2026-27 ఆర్థిక సంవత్సరంలో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. తొలి దశలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గానికి కనీసం 500 నుండి స్థానిక అవసరాలను బట్టి వెయ్యి ఇళ్ల వరకు నిర్మించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నగరానికి 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల ఉపాధి కోల్పోతామనే భయంతో పేదలు అక్కడ నివసించలేకపోయారని ఆయన విమర్శించారు. దానికి భిన్నంగా తమ ప్రభుత్వం పేదల వాస్తవ పరిస్థితులను గుర్తించి, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే, పిల్లల చదువులు, వైద్యం, రవాణా సౌకర్యాలకు ఇబ్బంది లేకుండా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలలో ఇళ్లను నిర్మించి, వారికి యాజమాన్య హక్కులతో పాటు శాశ్వత ఆర్థిక భద్రతను కల్పిస్తోందని చెప్పారు. హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఇప్పటికే గుర్తించి, హౌసింగ్ విభాగం ఆధీనంలోకి తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడ ఎన్ని ఇళ్లు నిర్మించాలి, అంతస్తుల సంఖ్య ఎంత ఉండాలి, ఒక్కో ప్లాట్ విస్తీర్ణం మరియు బిల్డింగ్ డిజైన్ల వివరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రెండు, మూడు రోజుల్లో తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

# 28 మంది శాసనసభ్యులం కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర కూర్చుంటం.. సమస్య వస్తే రాజీనామాకు రెడీ

గోదావరి నీళ్లను వెంటనే లిఫ్ట్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ రైతుల పక్షాన మేం డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఒక రైతే ముఖ్యమంత్రి అయితే ఏవిధంగా ఉంటదనేది చెప్పేందుకు .. ఈ రోజు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మన దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్దదైన, అద్భుతమైన ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంను కట్టారని అన్నారు. ఎందుకంటే కేసీఆర్ రైతు బిడ్డ, వ్యవసాయం గురించి తెలుసు కాబట్టి రైతు ఆవేదన తెలుసు కాబట్టి.. ఇవాళ కేసీఆర్ దుక్కి దున్ని సాలు వేస్తరు కాబట్టే కాళేశ్వరం నీళ్లనేవి ఎంత ముఖ్యమో కేసీఆర్‌కు తెలుసు. సీఎం రేవంత్ రెడ్డి భూదందాలు చేస్తూ భూములు కొని అమ్ముతడు కాబట్టి మీకు ఆ రైతుల విలువ అర్థమవుత లేదన్నారు.నేను మా బీఆర్ఎస్ పార్టీ పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాలు విసురుతున్నా. మా పార్టీలో ఆ దొంగలు పోయింది కాక 28 మంది శాసన సభ్యులం ఉన్నం. మీరు కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర నీళ్లు లిఫ్ట్ చేయండి.. ఏ ఒక్క ఇంచ్ అయినా అన్నారం కానీ, సుందిళ్ల బ్యారేజీలకు కానీ సమస్య వస్తే మేము 28 మంది రాజీనామా చేసి మళ్లీ పోటీ కూడా మేం చేయం. మీ ఇద్దరికీ ఈ సవాల్ ఒప్పుకోవడానికి దమ్ముందా..? అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు.మేం 28 మంది శాసనసభ్యులం వచ్చి కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర కూర్చుంటం. కొంతమంది అన్నారం, కొంతమంది సుందిళ్ల బ్యారేజీ దగ్గరు కూర్చుంటం. రండి చూద్దాం. మీరు కేవలం రైతులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో ఉన్నారని మండిపడ్డారు.



# తెలంగాణలోనూ ఎస్ఐర్ గడువు పెంచండి

తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని టీ కాంగ్రెస్ బృందం తెలంగాణ ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు మంగళవారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించింది. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నత్తనడకన సాగుతోందని, హైదరా బాద్ లో 15 శాతం కూడా పూర్తి కాలేద న్నారు. బీఎల్ ఓలు సరిగా పని చేయడం లేదని, అధికార యంత్రాంగాన్ని ఉపయోగిం చుకోవాలని కోరినట్లు చెప్పారు.

**'రక్తం'తో రాజకీయాలెందుకు..?**



అనేక మంది శాస్త్రవేత్తలు ఎల్నినో ప్రభావంతో వాతావరణ శాఖ వర్షాభావ పరిస్థితులు ఇబ్బందులు ఉంటాయని చెబుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందే కాళేశ్వరం కుంగిపోయిందని రక్తం పాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని, ఊరూరూ తిరిగి ఆ పార్టీ కుట్రలు ప్రజలకు తెలియ జేస్తామన్నారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక ప్రకారం నీళు నింపమని చెప్తే తాము వెంటనే నింపుతామన్నారు. తాము ఇంజినీర్లు ఇచ్చిన సలహాలు పాటిస్తామన్నారు. ప్రాజెక్ట్ ఉపయోగంలోకి రావాలంటే ఏమి చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని చెప్పారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## శృతి హాసన్ కొత్త ఇంటి గృహప్రవేశం.. కుటుంబ సభ్యులు కనిపించకపోవడంపై సందేహాలు

టాలీవుడ్, కోలీవుడ్ స్టార్ హీరోయిన్, ప్రముఖ గాయని శృతి హాసన్ జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఎన్నో విజయాలతో సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న శృతి తాజాగా చెన్నైలో ఓ విలాసవంతమైన కొత్త ఇంటిని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా గృహప్రవేశ వేడుక నిర్వహించి, కుటుంబ ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ప్రముఖ సెలబ్రిటీ ఫొటోగ్రాఫర్ వైరల్ భయానీ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. ఈ వేడుకలో శృతి హాసన్ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించారు. పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆమె ఫొటోలు అభిమానులను ఆకట్టుకున్నాయి. కొత్త ఇంటిని స్వయంగా తన కష్టార్జితంతో కొనుగోలు చేయడం పట్ల అభిమానులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.






## ఈ వారం ఎంటర్‌టైన్‌మెంట్ ఫుల్ డోస్..

### థియేటర్లలో కొత్త సినిమాలు, ఓటీటీలో భారీ రిలీజ్‌లు!

సినిమా అభిమానులకు ఈ వారం వినోదాల పండుగ సిద్ధమైంది. థియేటర్లలో పలు తెలుగు చిత్రాలతో పాటు ఓ భారీ హాలీవుడ్ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉండగా, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో కూడా ఆసక్తికరమైన సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. ముఖ్యంగా సమంత నటించిన బ్లాక్‌బస్టర్ 'మా ఇంటి బంగారం' డిజిటల్ ప్రీమియర్ ఈ వారంలోనే జరగనుండటంతో సినీ ప్రియుల దృష్టి మొత్తం ఓటీటీపై పడింది. మరి ఈ వారం థియేటర్లు, ఓటీటీలో విడుదల కానున్న చిత్రాలపై ఓ లుక్కేద్దాం.

### థియేటర్లలో కొత్త సినిమాల సందడి

ఈ వారాంతంలో తెలుగు ప్రేక్షకుల ముందుకు విభిన్న కథాంశాలతో పలు సినిమాలు రానున్నాయి. తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఓ సుకుమారి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. అలాగే ఆర్. మాధవన్ నటించిన 'జీడీఎన్' కూడా ఈ వారం విడుదల కానుంది. వీటితో పాటు సుమంత్ నటించిన 'మహేంద్రగిరి వారాహి', 'రాజా ది రాజా', 'ఆపరేషన్ అరుణారెడ్డి' వంటి చిత్రాలు కూడా థియేటర్లలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

## డిసెంబర్‌లో రానున్న 'ఇడుపు కాయితం'

అచ్చ తెలంగాణ మాండలికమైన ఇడుపు కాయితం అనే మాటను టైటిల్‌గా పెట్టి రూపొందిస్తున్న 'ఇడుపు కాయితం' చిత్రం ముహూర్తం రోజు నుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఇందులో జానపద గీతాలతో సుపరిచితురాలైన నాగదుర్గ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రియదర్శి హీరోగా తెలంగాణ నేపథ్య కథాంశంతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి వంశీ రెడ్డి దొండపాటి దర్శకుడు. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించి, డిసెంబర్ తొలివారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), జోర్దార్ సుజాత, చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చ రవి, బిత్తిరి సత్తి, అజయ్ బేతిగంటి, మైమ్ మధు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, నిర్మాణం: సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్, నిర్మాత: బన్నీ వాస్, దర్శకత్వం: వంశీ దొండపాటి.




## టాలీవుడ్‌లో ఫహాద్ ఫాజిల్ ఇంద్రజాలం

ఫహాద్ ఫాజిల్ ఇంద్రజాలికుని పాత్రలో కనిపించనున్న ఫాంటసీ డ్రామా 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. ప్రఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సమర్పణలో ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ పతాకాలపై ఎస్.ఎస్.కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శశాంక్ యేలేటి దర్శకుడు. సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. 'మనసులకు హత్తుకునే సినిమా ఇది. టీజర్ అందరికీ నచ్చే ఉంటుంది. ఇకపై రాబోయే కంటెంట్ ఇంకా బాగుంటుంది. ఫహాద్ ఫాజిల్ అంటే నాకు అభిమానం. 'పుష్ప' షూట్‌లో ఆయన్ను కలిసి ఈ కథ వినిపించాం. ఫస్ట్ నేరేషన్లోనే ఓకే చేశారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి జానర్ రాలేదు. ఇందులో వీఎఫ్ఎక్స్ కీలకం. రాజమౌళి స్టాంప్ పడ్డాకే స్క్రిప్ట్ లాక్ చేశాం. షూటింగ్ పూర్తయ్యాక మరోసారి ఆయనకు చూపిస్తాం' అని నిర్మాత ఎస్.ఎస్.కార్తికేయ చెప్పారు. ఆడియో బైట్ ద్వారా ఫహాద్ ఫాజిల్ మాట్లాడుతూ 'తెలుగులో హీరోగా స్ట్రెయిట్ సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నాను. మంచి స్క్రిప్ట్ కోసం చూస్తున్న సమయంలో డైరెక్టర్ శశాంక్ ఈ కథ చెప్పారు. ఇలాంటి మంచి ఫాంటసీ డ్రామా ఎలిమెంట్స్ ఉన్న కథ ద్వారా తెలుగులో సినిమా చేయడం ఆనందంగా ఉంది' అన్నారు.

## ప్రియుడితో నటి ఎంగేజ్‌మెంట్ .. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు!

తమిళ, తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన నటి బ్రిగిడా సాగా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన ఈ డస్కీ బ్యూటీ, ఇప్పుడు తన ప్రియుడు అనంత్‌తో నిశ్చితార్థం చేసుకుని అభిమానులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. బ్రిగిడా సాగా తమిళ టెలివిజన్, వెబ్ సిరీస్‌లు, సినిమాల ద్వారా నటిగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగులో 'ఆహా కళ్యాణం' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తన సహజ నటన, ఆకట్టుకునే అభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం 'సింధూరం', 'పెదకాపు' వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది.





# ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ఇంటింటికీ ప్రత్యేక సర్వే..

## సర్వాయిపేటలో ఓటర్లకు ఫారాల పంపిణీ.. నింపే విధానంపై అవగాహన!



**అర్జున్ సమాచారం జులై 14 మంచిర్యాల ప్రతినిధి:**

కోటపల్లి:ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు నమోదు ఫారాలను అందజేస్తూ వాటిని సక్రమంగా నింపే విధానంపై అవగాహన కల్పించారు. ఉద్యమ నేత, చెన్నూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన బృందం ఓటర్లకు నమోదు ఫారాలను అందించి, వివరాలు పూర్తిగా నమోదు చేయాలని సూచించింది. పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వివరించింది. ప్రతి అర్హుడి ఓటు హక్కు భద్రంగా ఉండేలా ప్రజలు సహకరించాలని కోరింది. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారి రాములు, బూత్ స్థాయి ప్రతినిధి రాజ్‌కుమార్ యాదవ్, కోటపల్లి మండల సామాజిక మాధ్యమాల బాధ్యుడు బాపు నాయక్, వార్డు ఓటర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోదారిపల్లె వంతెనను తక్షణమే నిర్మించాలి.

## విద్యార్థులు, గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వినతి!



**అర్జున్ సమాచారం జులై 14 మంచిర్యాల ప్రతినిధి:**

నస్పూర్, జూలై 14:జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోదారిపల్లెకు తక్షణమే వంతెన నిర్మించాలని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పౌనూర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు గోదారిపల్లె నుంచి పాఠశాలకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదారిపల్లె నుంచి వచ్చే దారిలో చెరువు మత్తడి ఉండటంతో వర్షాకాలంలో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుందని, ప్రతి ఏడాది విద్యార్థుల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు గ్రామస్తులు సైతం ఇదే సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో సైతం రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని గోదారిపల్లె వద్ద శాశ్వత వంతెన నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరిస్తే విద్యార్థుల చదువుకు, గ్రామస్తుల దైనందిన జీవనానికి ఎంతో మేలు జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయిన మునిసిపల్ ఏఈ

**పెద్దపల్లి. జులై 14.(అర్జున్ సమాచారం ప్రతినిధి )**

పెద్దపల్లి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కల్లెపల్లి సతీష్ కుమార్ రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఈ నేపథ్యంలో ఈఏ ఇంట్లో రూ.32.31 లక్షల అక్రమ నగదు స్వాధీనం చేసుకున్నారు. మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ కల్లేపల్లి సతీష్ కుమార్ను కాంట్రాక్టర్ బిల్లు ప్రాసెస్ చేసి టీయూఎఫ్ఐడీసీకి పంపేందుకు రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు...నిందితుడి వద్ద నుంచి లంచం నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల లెక్కల్లో చూపని నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు.. నిందితుడిని అరెస్ట్ చేసి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచారు.



# ప్రేమ వేధింపుల కేసులో ముగ్గురు అరెస్ట్.

## ప్రధాన నిందితుడితో పాటు తల్లి, అక్కను అదుపులోకి తీసుకున్న జైపూర్ పోలీసులు!

## మొబైల్ ఫోన్ స్వాధీనం.. నిందితుల ఒప్పుకోలు నమోదు!

**అర్జున్ సమాచారం జులై 14 మంచిర్యాల ప్రతినిధి:**

జైపూర్, జూలై 14: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన యువతి గోషిక మాధవి ఆత్మహత్య కేసులో జైపూర్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు గోనె వెంకటేష్‌తో పాటు అతని తల్లి గోనె శంకరమ్మ, అక్క గోనె శైలజలను మంగళవారం అదుపులోకి తీసుకుని నేర ఒప్పుకోలు పంచనామా నిర్వహించారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు జైపూర్ సీఐ నవీన్ కుమార్ తెలిపారు మంగళవారం ఎస్సై భూమేష్ తో కలిసి వివరాలు వెల్లడించారు పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు గోనె వెంకటేష్ కీలక విషయాలను వెల్లడించినట్లు పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం గోషిక మాధవితో పరిచయం ఏర్పడిందని, ఆ పరిచయాన్ని ప్రేమగా భావించి ఆమె అంగీకరించకపోయినా నిరంతరం వెంటపడుతూ పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు తెలిపాడు ని మాధవి పలుమార్లు తిరస్కరించినప్పటికీ ఆమెను వదలకుండా వేధించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు ఈ విషయాన్ని తన తల్లి శంకరమ్మ, అక్క శైలజకు చెప్పగా,



వారు కూడా "ఆమెను వదలొద్దు.. అలాగే ప్రయత్నిస్తే చివరకు పెళ్లి జరుగుతుంది" అంటూ తనను ప్రోత్సహించినట్లు విచారణలో వెల్లడించినట్లు పంచనామాలో పేర్కొన్నారు అనంతరం ముగ్గురూ కలిసి యువతి ఇంటికి వెళ్లి పెళ్లి చేయాలని కోరగా, కుల భేదాలు చూపిస్తూ యువతి కుటుంబ సభ్యులు నిరాకరించారని పేర్కొన్నారు. దీంతో పెళ్లి చేయకపోతే ఆమె పేరుతో తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. జూలై 10న గోదావరిఖనిలో మాధవిని కలసి మరోసారి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసి, అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించినట్లు వెల్లడించాడు. జూలై 11న పెద్దల సమక్షంలో జరిగిన పంచాయతీలోనూ యువతి కుటుంబం వివాహానికి నిరాకరించడంతో, తన తల్లి, అక్క కలిసి "మా వాడికి ఏదైనా జరిగితే ఊరుకోం" అంటూ బెదిరించినట్లు విచారణలో పేర్కొన్నారు. . నిందితుడు వెంకటేష్ వద్ద ఉన్న వివో కంపెనీకి చెందిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ ద్వారానే మాధవికి తరచూ కాల్స్ చేసినట్లు నిందితుడు అంగీకరించాడని, ఫోన్‌ను స్వాధీనం చేసుకుని సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నట్లు పంచనామాలో వెల్లడించారు. అనంతరం శంకరమ్మ, శైలజల వాంగ్మూలాలు కూడా నమోదు చేయగా, వారు కూడా ప్రధాన నిందితుడు తెలిపిన వివరాలనే ధృవీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో సేకరించిన సాక్ష్యాలు, సూసైడ్ నోట్, మొబైల్ ఫోన్ వివరాలు, నిందితుల వాంగ్మూలాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లువివరించారు

# పిఆర్సి పెండింగ్ డి ఏ లను, వెంటనే ప్రకటించండి

## తపస్ రాష్ట్ర సేవా వింగ్ కో కన్వీనర్ ఎస్ శ్రీనివాసరావు

**అర్జున్ సమాచారం, మంచిర్యాల ప్రతినిధి: జూలై 14:**

తపస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ రోజు కలెక్టరేట్ వద్ద జరిగిన జిల్లాస్థాయి ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర సేవా వింగ్ కో కన్వీనర్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 3 సం.లు గా అమలుకు నోచుకోని పి ఆర్ సి ని, పెండింగ్ లో ఉన్న ఆరు డీఏలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 100 రోజుల్లో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్న హామీ ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాం నుండి ఉద్యోగులు ఆర్థికంగా చితికిపోయారని, ఈ ప్రభుత్వంపై విశ్వాసంతో ఓట్లేసి గెలిపించారని, 3సం.లుగా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న అలసత్వాన్ని భరించలేకే తమ నిరసనను ధర్నా ద్వారా వ్యక్తం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిఆర్సి కాల పరిమితి ముగిసి జూన్30 తో 3సం.లు పూర్తయిందని, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆర్థికంగా ఒక్కో ఉద్యోగి నెలకు 20 వేల నుండి 30 వేల వరకు నష్టపోతున్నాడని, 51% ఫిట్మెంటు తో వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని, సుప్రీంకోర్టులో ప్రభుత్వం వేసిన ఎస్ఎల్పిని రద్దు



చేసుకొని, డిఎస్సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని రాష్ట్ర మహిళా వింగ్ కో కన్వీనర్ రమాదేవి కోరారు. జీవో 190 ను విద్యాశాఖలో వెంటనే అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు జీతాన్ని విడుదల చేయాలని, రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని, నష్టపోయిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా అధ్యక్షులు బగ్గని రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధివిధానాలను రూపొందించకుండా, ఉద్యోగి అనుమతి లేకుండా ఇహెచ్ఎస్ కు మూలవేతనంలో 1.5% కోత విధించి రెండు నెలలైనా అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రధాన కార్యదర్శి భారతి అశోక్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షాన రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బగ్గని రవి కుమార్, భారతి అశోక్, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, రమాదేవి, నీలేష్ కుమార్, కొట్టె నాగరాజు, సింగి రెడ్డి సాంబయ్య, తోడె తిరుపతిరెడ్డి, రమణయ్య, మోకెనపల్లి శ్రీనివాస్, అయిందాల నాగేందర్, చెట్ల శ్రీకాంత్, మండడి సత్తిరెడ్డి, రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, అనురాధ, తిరుమల, గీతాబాయి, పొద్దుటూరు శ్రీనివాస్, మండల నాయకులు మేకం రమేష్, కృష్ణమూర్తి, నూకల సురేష్, మహేష్, రాజేశ్వర్, సంతోష్ , శ్రీనివాసరెడ్డి, పీవీకే ప్రసాద్, దిలీప్, తిరుపతి లు పాల్గొన్నారు. వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం అడిషనల్ కలెక్టర్ రాములు గారికి వినతి పత్రం సమర్పించారు.

# బిసి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల జగిత్యాలను ఆకస్మికంగా సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

**అర్జున్ సమాచారం జులై 14 జగిత్యాల ప్రతినిధి ::**

ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ జనరల్ మీటింగ్ తదనంతరం బీసీ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సందర్శించి, అందులోని వంటశాల మరియు స్టోర్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థుల భోజన సదుపాయాల నాణ్యత గురించి అడిగి తెలుసుకుని, ప్రతిరోజు అందజేసే బూస్టర్ మేను ను పరిశీలించి వాటి నాణ్యత మరియు కేటాయింపు గురించి చర్చించడం జరిగింది, అనంతరం విద్యార్థులతో పాటు పంక్తిలో కూర్చుని భోజనం చేశారు. అలాగే విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించడం జరిగింది. అలాగే మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు... మరియు కళాశాల భవనం గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగింది.. విద్యార్థుల ఆరోగ్యం పై కూడా సంబంధిత కళాశాల హెల్త్ సూపర్వైజర్ తో మాట్లాడి, ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవసిందిగా సూచించారు. విద్యార్థులకు ముఖ్యమంత్రి 40% డైట్ చార్జెస్ పెంచడం జరిగింది అలాగే రాష్ట్రంలోని స్కూల్ పిల్లలు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని కల్పించినందుకు గాను విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. దీనికిగాను విద్యార్థులు సంతోషంతో ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు... ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి-శ్రీనివాస్, కౌన్సిలర్ సాయి కిరణ్, కో ఆప్షన్ మెంబర్స్ మరియు కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జయరాజ్, మరియు కళాశాల ప్రిన్సిపల్ -సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.